కథ:

# తీరని కోరిక

— శ్రీమతి అల్లంరాజు రాజేశ్వరి

[గత సంచిక తరువాయి]

మర్నాడు లక్ష్మి, మోహను, సుశీలా, చంద్రం భోజనాలుచేసి ఊర్లోకి బయలుదేరారు. రెండు జంటలు రెండు రిక్షాలలో చార్మినార్ వైపు వెళ్ళారు. లక్ష్మికి ఆ రిక్షా ఎక్కికూర్చుంటే గూట్లో కూర్చున్నట్లనిపించింది. మరి హైద్రాబాదు రిక్షాలంటే అంతేకదూ? తనెప్పుడూ ఎక్కలేదుకనుక అలా ఉంది. దానికితోడు ప్రక్కన మోహను కుదురుగా కూర్చోకుండా ఏవో కబుర్లు చెపుతూ గిలిగింతలు పెడుతూ నవ్విస్తూ కవ్విస్తూ చిలిపిగా అల్లరి చేస్తున్నాడు. అసలే అందులో కూర్చుంటే ఒకరిఒళ్ళో ఒకరు ఒదిగిపోయినట్లుంది. దానికి తోడు 'మోహన్ చేష్టలతో లక్ష్మికి అన్నీ క్రొత్తక్రొత్త అనుభూతులతో సిగ్గుగా ఉంది అలా ఆరాత్రి వరకు మ్యూజియం, పార్కు వగైరాలన్ని తిరిగి ఇంటికి చేరారు. మర్నాడు మధ్యాహ్నం మేట్నీ ప్రోగ్రాం వేసుకున్నారు, రాత్రి కెలాగు ప్రయాణంకదా అని మేట్నీకి వెళ్ళారు, వచ్చేసరికి వర్ధనమ్మగారు అన్నీసర్ది ప్రయాణానికి తయారుచేసింది తొందరగా భోజనాలు ముగించి స్టేషన్కు వెళ్ళారు ప్రయాణం సుఖంగానే జరిగింది.

క్రొత్తకాపురంపెట్టి దగ్గర దగ్గర నెల అవుతోంది. వర్ధనమ్మగార్ని రమ్మని భద్రంగారు తరుచు ఉత్తరాలు వ్రాస్తున్నారు. వారంరోజులుండి వెడదామనుకున్నా వర్ధనమ్మకి నెల అవుతున్నా వెళ్ళడం పడలేదు. కోడలికి వంటచేతకాదుట అందుకని దగ్గరుండి నేర్పుతోంది. కొత్తకాపురం ఒక్కర్తే బిక్కుబిక్కుమంటూ ఉంటుందని జవాబు వ్రాసింది. నాల్గురోజులలో వస్తానన్నట్లు మళ్ళీ రాసిన ఉత్తరంచూసి భద్రంగారు స్థిమితపడ్డారు.

అత్తగారువెళ్ళిన నాల్గురోజుల వరకు లక్ష్మికి ఏమీతోచలేదు. తరవాత ప్రక్కంటి సరోజినితో పరిచయమయినది. కాసేపు పుస్తకాలతో కాలం గడిపితే కొంత సరోజనితో కాలక్షేపం అవుతోంది. పెళ్ళి అయి ఐదుఏళ్ళుగడిచినా లక్ష్మికి ఇంకా సంతానప్రాప్తి కలుగలేదు. ప్రక్కింటి సరోజినికి పాప పుట్టింది. బొద్దుగా ముద్దుగా చూడముచ్చట వేసింది, లక్ష్మికి ఆపాపని చూస్తే తనకి అటువంటిభాగ్య మెప్పుడు లభించునోకదా. అనుకుంది. స్త్రీకి మాతృమూర్తి కావాలని కోరడం సహజమేమో.

ఒకరోజు సాయంత్రం మోహన్ కోసం ఎదురుచూస్తూ లక్ష్మిబాయి సరోజిని కూతుర్ని ఎత్తుకుని వీధి వరండాలో నుంచుంది, ఆదారిన పోయే ప్రక్కవాళ్ళ పనిమనిషి ఆ పాపని చూచి ఎన్నాళ్లయిందమ్మగోరూ। పాపకి ముద్దుగున్నాది మీపోలికేనాగున్నది? అంటూ పలకరించి వెళ్ళింది.

దానితో మళ్ళీ అడుగునపడ్డ సంతానంపై కోరికపై కోరకసాగింది. ఎన్నాళ్ళయింది. పెళ్ళిఅయి ఆరేళ్ళుదాటినా అత్తగారు కోరుకున్నందుకైనా ఒక నలుసు కలుగలేదే అని వ్యధ చెందసాగింది. పాప చిన్నగా తప్పటడుగులు వేస్తూ ఉంటే అలా చూస్తూ ఉండిపోయింది

పాపకి ఏడాదివెళ్ళకుండానే మళ్ళీ సరోజినికి నెల తప్పింది. పాపం పాప తల్లిపాలు తృప్తిగా తాగనే లేదు. మోహన్కి అంతగా పిల్లల ధ్యాస ఉన్నట్లులేదు. లక్ష్మి ఎప్పుడైనా సరదాకి సరోజిని కూతుర్ని చూపించి మనకీ ఇలాటిపాపఉంటే బాగుండదూ? అంటే ఆ ఎందుకు లెద్దూ ఇప్పటినుంచీ అడ్డుగా అని నవ్వేసేవాడు. దాంతో తనకి ఆ కోరిక తగ్గినట్టుంది అప్పటికి కాని మళ్ళీ అదే ధ్యాస ఎక్కువౌతుంది. వంటరిగా ఆలోచిస్తోనప్పుడు.

ఈసారి సరోజిని పురిటి కెళ్ళినపుడు లక్ష్మికేమీ తోచలేదు ఎన్ని పుస్తకాలు చదివినా కాలంజరగనట్టే అనిపించేది, పాపతో ఎక్కువసేపు. సరదాగా గడిపేదికదా మరి మర్నాడు పాపావాళ్లు వస్తున్నారంటే ఎంతో సంతోషించింది. లక్ష్మి వాళ్ళప్రక్కవాటాలో వుంటున్న మాటేగాని సరోజా లక్ష్మి ఒక

[తరువాయి 20 పుట]

[6వ పుట నుండి]

ఇంటివాళ్ళలాగే మసలుకొనేవారు మగవాళ్ళు ఇద్దరూ ఆఫీసుకి వెళ్ళగానే సరోజ, లక్ష్మి ఇద్దరూ కలసి ఒకచోటే ఇద్దరివంటలు వడ్డించుకుని తినేవారు. ఏదైన సినిమాకివెడితే రెండు కుటుంబాలు కలిసేవెళ్ళాలి. బట్టలుకూడా ఇంచుమించు సరోజ లక్ష్మి ఒకేరకం తీసుకునేవారు ఇలా ఇద్దరికీ చాలా సన్నిహితం ఏర్పడి ఒకరిమీద ఒకరికి బాగా గురి కుదిరింది ఇద్దరిమధ్య అసలైన సన్నిహితురాలు పాప ఉండనే ఉంది. తల్లివద్దకంటె లక్ష్మిదగ్గరే పాప ఎక్కువకాలం గడి పేది.

మర్నాడు సరోజ పాపని బాబుని తీసుకునివచ్చింది. రాగానే ముందు లక్ష్మి అన్నం తింటోన్నదల్లా చిన్నపిల్లలా అలాగే గబుక్కుని వెళ్లి పాపని తీసుకుంది. ఐదునెలల్లో పాప ఎంతో ఎదిగినట్లనిపించింది. మాటలుకూడా బాగావచ్చాయి. చాలా చురుకైన పిల్ల. ఇంక బాబు పసివాడుకదా! వెన్నముద్దలా ఎత్తుకుంటే మెత్తగా మరీముద్దుగా ఉన్నాడు. బాబుని చూశాక లక్ష్మికి చంటిపిల్లలమీద మోజు మరీ ఎక్కువైంది అస్తమానం పిల్లలనుగురించి ఆలోచనలు మెదడంతా తిరిగేవి. అప్పుడే తొమ్మిదేళ్లయి కాపరానికొచ్చినా పిల్లలెందుకు కలుగులేదో? ఒకసారి డాక్టరుకు చూపించుకోవాలని మోహన్‌తో అంటే నీతలకాయ పిల్లలు పుట్టడానికి డాక్టర్లేమి చేస్తారు. రోగంవస్తే మందిస్తారుకాని అని తన మాట కొట్టిపారేశారు. ఇంక ఆ ఆలోచన మానుకుని భగవంతునిపై భారంవేసి ఏవో పూజలు పునస్కారాలు చేసేది. ఏం చేసినా ఫలితం కనబడలేదు.

ఆరోజు ఆదివారం అంతాకలిసి మధ్యాహ్నం మ్యాట్నీకి వెళ్లాలని ప్రోగ్రాం వేసుకున్నారు. మోహన్ టిఫిన్ తిని కాఫీ త్రాగుతుంటే బాబు వచ్చేడు. అప్పుడే వాడికి మాటలు నడక బాగా వచ్చేశాయి. అత్తా అమ్మ పిలుస్తోంది అంటూ ముద్దుగా బుల్లిబుల్లి అడుగులేస్తూ వస్తుంటే మోహన్‌కి ముద్దుగా కనిపించేడు. కాఫీ చూసి మామయ్యా నాకూ ఇయ్యవూ అంటూ చెయ్యి చాపాడు. అలా అడిగేసరికి మోహన్‌కి సరదావేసి ఇస్తానంటూ బాబుని తీసుకుని ముద్దుపెట్టుకుంటున్నాడు. అంతలో ముఖం కడుగుకుని గదిలోకి వస్తున్న లక్ష్మి కళ్లకి ఆదృశ్యం కళ్లబడి సంబరపడిపోయింది. కాని అంతలోనే విషాద రేఖలు ఆవరించాయి, అదే తన కొడుకైతే అతడు ఇంకా ఎంత సంతోషించేవారో ఈమధ్య మోహన్‌కికూడా ప్రక్క ఇంట్లో ఇద్దరు పిల్లలు ముచ్చటగా ఆడుతూంటే తనింట్లోకూడా అలా పసిపాపలు తిరగాలనిపిస్తోంది. కాని లక్ష్మి బెంగ తెలుసునుకనుక ఆమె దగ్గరంటే బాధపడుతుందని ఆ కోరిక నలాలోపలే దాచుకున్నాడు అసలే ఈమధ్య లక్ష్మికింక పిల్లలు పుట్టరేమో అనే దిగులు పట్టుకుంది. అయినా ప్రక్క పిల్లలతో ఎలాగో సరదాగానేకాలం గడిపివేస్తోంది. కాని తనకి స్వంతబిడ్డకావాలని మాతృమూర్తి అవాలని బాధ బయలుదేరుతూనే ఉంటోంది, మధ్యమధ్య.

ఉన్నట్టుండి ఒకరోజు మోహన్‌కి ట్రాన్స్‌ఫర్ ఆర్డర్సు వచ్చాయి. వాళ్ళకి ఆఊరినుంచి బెజవాడకి మార్చినట్లు తెలిసింది లక్ష్మికి. దాంతో నిజంగా మూర్ఛవచ్చినంత పనైంది. అసలే పిల్లలకోసం తపించే తనకి ఈ పిల్లలు కాస్త ఊరట నిస్తున్నారంటే ఆ ఆశకూడా లేకుండా వాళ్ళకి దూరంగా పోవాలా అని బాధపడింది.

సరోజ కిప్పుడు ఆరోనెల లక్ష్మికి ఎక్కువ సంతోష మేమంటే ఇప్పుడు సరోజకి పుట్టబోయేబిడ్డని తనకి స్వంతంగా ఇస్తానని మాటఇచ్చింది. కాని ఆబిడ్డ పుట్టబోయేసమయానికి తాను దూరంగా వెళ్ళవలసివస్తోందని మరీ దిగులుపడింది. సరోజ మెల్లిగా లక్ష్మిని ఊరడించి బెంగ పెట్టుకోవద్దని తనకెప్పుడు చూడాలనిఉంటే అప్పుడు వచ్చి తనింట్లో ఉండమని మాకు వీలైనప్పుడు మేముకూడా మీ ఊరు వస్తామని పిల్లలని చూడవచ్చని నచ్చచెప్పింది

దీర్ఘరోగులకు
ఉత్తమ వైద్యము
నపుంసకత్వము, శుక్ల నష్టము (హస్త ప్రయోగము, అంగము సన్నగిలి కురచ సంభోగ కాల మందు అసంతృప్తి నిన్ని) ఒక డోస్‌తో ఎన్నడు కనివిని ఎరుగని పిస్య స్తంభనకల్గి పోయినిచ్చును స్త్రీనికోరు ప్రతి పురుషుడు వాడ తగినది ఉబ్బసము, బోదకాళ్ళు, చెవుడు, కడుపునొప్పి, కఫం, బొల్లి, చర్మవ్యాధులు గ్యారంటీ వైద్యము పోస్టుద్వారా కూడ చేయబడును.
శ్రీ బాలాజీ వైద్యశాల
డా॥ వి. కుమారస్వామి దేవర
ట్రావెలర్సు బంగ్లా రోడ్డు
తెనాలి (ఆం.ప్ర.)

పురుడురాగానే నీకు ఉంగరాను వేస్తాము వెంటనే సుబ్బన్నవాళ్ళ పిన్నిని తీస్కు వెళ్ళి పెంచుకుంటున్నాను నేను మాట ఇచ్చానని సరోజ చెప్పేసరికి లక్ష్మికి కళ్ళ వెంట నీరొచ్చినటయింది. ఎలాగైనా ఓ నాల్గు నెలలు ఓపిక పడితే పసికందుతో కావలసినంత కాలక్షేపమని తలచుకొని సంతోషించింది.

లక్ష్మిబాయికి బెజవాడ వెళ్ళాక ఒకసారి ఆరోగ్యంబు గొంపర ఒక రోజు ఆస్పత్రికి వెళ్ళి చూపించుకుంది. అలాగే ఒకసారి సంతానయోగం ఉందో లేదో పరీక్షచేసి చెప్పమని లేడీ డాక్టరిని అడిగింది. ఆశ చంపుకోలేక డాక్టరు అన్ని పరీక్షలు చేసి నీకు బిడ్డ ఎంచి మూసుకుందని ఇకవైద్యం లేక పాతికేళ్ళవయస్సుంటే ఆపరేషన్ చేయవచ్చుననియు నీకు వయస్సు దాటిందికనుక ఇంక సంతానాశ వదులుకోవాలని చెప్పింది. దాంతో తనకు పెద్ద దెబ్బ తగిలినట్టే అయిపోయింది లక్ష్మికి. ఇంటికి వస్తూనే మంచంమీద వాలి ఎంత సేపో ఏడుస్తూ పడుకుంది. తనకి సంతాన ప్రాప్తి లేదన్న మాట పున్నామ నరకం తప్పదేమో అని భయపడింది పళ్ళు పళ్ళు గుండె దిటవు చేసుకుంది.

ఆ సాయంత్రమే మోహన్‌కి ఆఫీసునుంచివచ్చేముందే టెలిగ్రాం వచ్చింది. తల్లికి సీరియస్‌గా ఉందని. వెంటనే ఆ రాత్రి రైలులో మోహన్, లక్ష్మి బయలుదేరి వెళ్ళారు మర్నాడు మధ్యాహ్నం 11 గం॥ లకి చేరుకున్నారు. అప్పటికే అంతా అయిపోయింది. అందరూ వాళ్ళ కోసమే ఎదురు చూస్తున్నట్టున్నారు. కొడుకుని చూడగానే భద్రయ్యగారు పసివానిలా కౌగలించుకొని ఏడ్చేశారు. నాయనా మీఅమ్మ మనుమడు కలగాలని కలవరించిపోయింది నాయనా దానిఆశ ఫలించకుండానే వెళ్ళిపోయింది. అంటూ వాపోయారు. ఆమాట నేటికి లక్ష్మికికూడా పట్టెడు దుఃఖం ముంచుకొచ్చింది ఆ కోరిక తీర్చ లేకపోయామే అని. అన్నీ పూర్తిచేసి 12 వ రోజునే రాత్రిబస్సులో బయలుదేరారు లక్ష్మి మోహనులు. మోహనుకి శలవు యివ్వడంలేదు. వెళుతూ వెళుతూ మధ్యలోనున్న సరోజగారి ఊరులో దిగి సరోజ ఇంట్లో వెళ్ళి పలకరించి వచ్చింది బస్సు స్టేండు కిదగ్గరలోనె సరోజవాళ్ళఇల్లు, ప్రొద్దున్నే 5 గం॥ లకి బస్సుదిగిన వాళ్ళకి సరోజభర్త బజారుకివెడుతూ బస్సు స్టేండు దగ్గర కనిపించి పలకరించాడు. మోహన్ తల్లి గతించిన సంగతి తెలిసి విచారించాడు, వాళ్ళను ఇంటికి తీసుకెళ్ళి మధ్యాహ్నం భోజనాలు చేసి వెళ్ళమని బలవంతం చేశాడు. ఇంట్లో సరోజ అత్తగారు మాత్రం ఉన్నారు. సరోజ పురిటికి పుట్టింటికి వెళ్ళిందని పండంటి కొడుకు పుట్టిపోయాడని ఇంటికి రెండు నెలలు అవుతుంది పట్టు పడి చెప్పారు. లక్ష్మికి మూర్ఛ పోయి నంత పని అయింది. మాటలేకుండా కాసేపు ఉండుకుంది. ప్రయాణ బడలికేమో రాత్రంతా నిద్రలేక నీరసమొచ్చిందనుకుని సరోజఅత్తగారు, ఏమీ మాట్లాడకుండా అలాగే కాస్సేపు ఊరుకున్నారు అరగంటవరకూ అలాగే ఉండిపోయినలక్ష్మి మెల్లిగా లేచి స్నానంచేసివచ్చింది భోజనాదులైనాక వేళకి గాఉండాలక్ష్మి లేకపోతే రేపు వెడుదురుగాని అని సరోజఅత్తగారు అన్నారు ఇంతేలిక నా బెంగ ఎప్పుడూ ఉన్నదేలెండి మావారికిశలవు అయిపోయింది ఈ రాత్రికి ఇల్లుచేర్తే రేపు ఆఫీసుకు వెళ్ళాలి అంటూ సిద్ధమైంది బెంగ ఎందుకమ్మా ఎలాజరిగేది అలాజరగాలి మనం తప్పించగలమా విధి నిర్ణయం. అంటే లక్ష్మి మనబెంగం తా తల్లిలాతనని ఆగరిస్తే ఆమెకి చెప్పుకుని ఆపిల్లాడు కూడా తనకి స్వంతం కాడే దక్కేవాడేమోనని చెప్పి కన్నీళ్ళు నింపుకుంది అత్తగారికో రిక తీర్చకపోయినా తనకోరిక కూడా ఆ భగవంతుడు తీర్చలేదే అని వాపోయింది. ఇద్దరికీ తీరని కోరికే అయింది.

★


**RATNAMS' N-OIL**

(కై ప్రాతఃకాల మాత్రమే)

అంగనరములు బలహీనతచెంది చిన్న నైనచో తిరిగి యథాప్రకారము అంగ పూర్తి సౌఖ్యమనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతిగల స్పెషలురకము అర్జంటు గుణమునకు రూ. 25 లు చిన్నసీసా రూ. 10–లు. టపాఖర్చులు. రూ. 2–లు పైకం పంపాలి

డా॥ రత్నం సన్స్ (Estd 1904)

మలకపేట బిల్డింగ్సు, అజంపురా మార్కెట్ వద్ద, హైదరాబాద్–3 (ఆంధ్రప్రదేశ్)



**చుక్కాని**

జాతీయ వారపత్రిక

చందా వివరాలు

సం॥ చందా రు 12

అర్ధ సం॥ చందా రు 6

పోస్టేజీ ఉచితం